## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, ప్రకాశం జిల్లా, ఒంగోలు

# పత్రికా ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు, విజయవాడ మరియు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారి ఆదేశాల మేరకు జిల్లా నియామకపు కమిటీ ద్వారా ఈ క్రిందనుదహరించిన ఉద్యోగముల కొరకు కాంట్రాక్ట్ పద్ధతి లో ప్రకాశం జిల్లా నందు గల వివిధ ఆరోగ్య కేంద్రములలో పనిచేయుటకు గాను అర్హులైన అభ్యర్దుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| వరుస సంఖ్య | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | వేతనం | విద్యార్హత |
|---|---|---|---|---|
| 1 | స్టాఫ్ నర్స్ | 28+69 = 97 | Rs.34,000/- | ఇంటర్ తో పాటు జనరల్ నర్సింగ్ మరియు మిడ్ వైఫరి కోర్సు చేసినవారు మరియు బి. యస్సీ. నర్సింగ్ కోర్సు చేసినవారు. ఆంధ్ర ప్రదేశ్ నర్సెస్, మిడ్ వైఫ్స్ కౌన్సిల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారు |
| 2 | ఫార్మాసిస్ట్ | 10+2 = 12 | Rs.28,000 /- | ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల నుండి రెండు సంవత్సరాల డిప్లొమా ఇన్ ఫార్మసీ/బి. ఫార్మసీ చేసిన వారు, ఆంధ్ర ప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారు |
| 3 | ల్యాబ్ టెక్నీషియన్ | 22+9 = 31 | Rs.28,000 /- | 10 వ తరగతి తరువాత రెండు సంవత్సరముల డి. యం. యల్. టి./బి. యస్సీ గ్రాడ్యుయేషన్ లో ఎం. యల్. టి కలిగిన వారు/ఇంటర్మీడియట్ ఒకేషనల్ లో ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు/ప్రభుత్వ కళాశాలలో ఒక సంవత్సరం క్లినికల్ ట్రైనింగ్ అప్రెంటిస్ షిప్ పూర్తి చేసిన వారు అర్హులు. ఇంటర్మీడియట్ తరువాత ఒక సంవత్సరం ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు. పైన తెలిపిన అర్హతల తో పాటు, ఆంధ్ర ప్రదేశ్ పారా మెడికల్ బోర్డు లో రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు |

పైన పేర్కొన్న కాంట్రాక్ట్ ఉద్యోగముల నియామకము అమలు చేయుటకు మరియు నిలుపుదల చేయుటకు జిల్లా నియామకపు కమిటీ వారికి పూర్తి అధికారము కలదు.

దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరములు www.prakasam.ap.gov.in వెబ్ సైట్ నందు పొందుపరచబడినవి, పూర్తి చేసిన దరఖాస్తులు తేది:27.06.2020 నుండి తేది:22.07.2020 వరకు ఉదయము 10.30 నుండి సాయంత్రం 05.00 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, ప్రకాశం భవనము, ఒంగోలు నందు సమర్పించవలెను.

**గమనిక:** 1.ఖాళీల సంఖ్య హెచ్చు తగ్గులు జిల్లా నియామకపు కమిటీ, ప్రకాశం జిల్లా వారి నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది.

2.కోవిడ్-19 రిక్రూట్ మెంట్ నందు ఒక సంవత్సరము ఉద్యోగము పొందిన స్టాఫ్ నర్స్ లు కూడా తప్పనిసరిగా పై ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరడమైనది.

3. ల్యాబ్ టెక్నీషియన్, యం.యన్.వో, యఫ్.యన్.వో మరియు స్వీపర్ ఉద్యోగముల కొరకు గతములో తేది:24.04.2020, 05.05.2020 లలో జారీ చేసిన నోటిఫికేషన్ లు రద్దు చేయబడినవి.

Sd/-

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**
**ప్రకాశం జిల్లా, ఒంగోలు**

Sd/-

**కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్**
**ప్రకాశం జిల్లా, ఒంగోలు**